యువత మెగా జాబ్ మేళాను

## సద్వినియోగం చేసుకోవాలి

అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ | 02లో



నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం 29 జూన్ 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు : 08

# ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులు దోపిడీ

- ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులు దోపిడీ
- ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న స్కూల్స్ యాజమాన్యం
- స్కూల్ ఫీజు తో అయిపోయిందా లేదు లేదు బడిలో దుకాణం
- పాఠాలు చెప్పడానికి 10 వ తరగతి చాల చాలు చాలు.......
- యూనిఫామ్ ప్రైవేట్ కొట్టులో కానీ ఆదాయం విద్యా సంస్థల యాజమాన్యానికి...
- కనిపించని ఆట స్థలాలు...




జగిత్యాల జిల్లా మెట్‌పల్లి డివిజన్ పరిధిలో ప్రైవేట్ స్కూల్ లలో అధిక వసూళ్లలో అడ్డు అదుపు లేకుండా పోయింది. పిల్లలు తల్లిదండ్రులు లు ప్రైవేట్ స్కూల్లో మోజులో పడి ప్రైవేట్ విద్యాసంస్థలకు కాసుల వసూళ్లకు అవకాశం గా మారింది. నిబంధనలకు విరుద్ధంగా వసూళ్లకు పాల్పడుతున్న పట్టించుకోని ఉన్నత అధికారులు. డివిజన్ పరిధిలో ఉన్నటువంటి విద్యాసంస్థలు ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారు. అంతేకాకుండా గ్రామంలో నుండి వచ్చే పిల్లలకు హాస్టల్ వసతి వారికి అత్యత అవసరం ఉంటుంది కాబట్టి. దాని ఆసరాగా తీసుకుంటున్న ప్రైవేట్ విద్యాసంస్థలు ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న పిల్లలకు 40 వేల రూపాయల నుండి 60 వేల రూపాయల వరకు తీసుకుంటున్నారు. ఆరవ తరగతి నుండి 8వ తరగతి చదివే పిల్లలకు 60 వేల నుండి 85 వేల వరకు అలాగే 8వ తరగతి నుండి పదవ తరగతి పిల్లలకు లక్ష నుండి లక్ష పదివేల రూపాయలు వసూలు చేస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలు. తల్లిదండ్రులు అంత కాదండి ఇంత తీసుకోండి అని అడగడంతో మీకు నచ్చితే ఉండండి లేదంటే మీకు నచ్చిన స్కూల్ కి వెళ్ళిపోండి అంటున్న ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యం. సరే అది కాకుండా ఇంకో స్కూళ్లకు పంపిద్దాం అనుకుంటే తక్కువ ఫీజులు ఉన్నటువంటి స్కూల్ లేకపాయే అన్ని తల్లిదండ్రులు వాపోతున్నారు.

- మెట్‌పల్లి.జూన్28(నినాదం ప్రతినిది)

### యూనిఫామ్ ప్రైవేట్ కొట్టులో కానీ ఆదాయం విద్యా సంస్థల యాజమాన్యానికి

కొన్ని స్కూళ్లలో మాత్రం ప్రైవేట్ షాపులో నుంచి కమిషన్లు తీసుకుంటూ వారు చెప్పిన కొట్లోనే స్కూల్ యూనిఫామ్స్ తీసుకోవాలి లేదంటే వేరే ఏ చోట దొరకదు ఇది వారు చేస్తున్న ఇంకో రకమైన దోపిడి... మరికొన్ని స్కూల్లో మాత్రం రుసుము వసూలు చేస్తూ యూనిఫామ్ ఇస్తున్నారు.

### స్కూల్ ఫీజుతో అయిపోతుందా లేదు లేదు బడిలో దుకాణం

పాఠశాలలో కొత్త సంవత్సరం ప్రారంభం అవుతున్న తరుణంలో పుస్తకాలు డ్రస్సుల విక్రయాలు పాఠశాలలోనే మొదలవుతాయి. ఇలా చేయడం వల్ల స్కూల్ లలో మరింత దోపిడి మొదలయ్యింది . కొన్ని స్కూళ్లలో మాత్రం పుస్తకాలు నర్సరీ నుండి నాలుగవ తరగతి వరకు 4 వేల రూపాయలు .ఐదవ తరగతి నుండి ఎనిమిదవ తరగతి వరకు 5,000 నుండి 7 వేల రూపాయలు. ఎనిమిదవ తరగతి నుండి పదవ తరగతి వరకు 7 వేల నుండి 10000 రూపాయల వరకు వసూలు చేస్తున్నారు.

### కనిపించని ఆట స్థలాలు

డివిజన్ పరిధిలో గల స్కూళ్లలో ఏ ఒక్క స్కూల్లో కూడా ఆట స్థలాలు ఉండవు. కొన్ని స్కూల్లలో ఉన్నాయంటే ఒకటి లేదా రెండు స్కూల్లో ఉంటాయి. అది కూడా నామమాత్రానికే ఉన్నాయి వాటిని విద్యార్థులు ఆడుకోవడానికి కాకుండా వారి బస్సులు పెట్టు కోవడానికి మాత్రమే ఉపయోగపడతాయి. విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమైనదో ఆట అంతే ముఖ్యం అని ప్రభుత్వం జీవో ప్రకారం చెప్పన్న పట్టించుకోని విద్యాసంస్థలు.

### పదవ తరగతి చాలు..!

విద్యార్థులకు బి ఈడి పూర్తి చేసిన వారితోనే పాఠాలు చెప్పించాలి కానీ పదవ తరగతి చదివితే చాలు ఇక్కడి విద్యా సంస్థలు వారితోనే పాటలు చెప్పిస్తున్నారు. ఎందుకంటే బీఈడీ చేసిన వారికి రుసుము జీతాలు ఎక్కువ చేయాల్సి వస్తుందని చెల్లించాల్సి వస్తుందని పదవ తరగతి ఇంటర్ చదివిన వారితోనే పాటలు పూర్తి చేపిస్తున్నారు దీనికి సంబంధిత అధికారులు అండ దండాలు కూడా ఉన్నాయని బహిరంగంగా విమర్శిస్తున్నారు.

### నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు: భీమయ్య (ఎం ఈఓ)

ప్రైవేట్ పాఠశాలలో యాజమాన్యాలు నిబంధనలకు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటాం మెట్ పల్లి డివిజన్ పరిధిలో గల అన్ని పాఠశాలలు సర్క్యులర్ జారీ చేశాము నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటాం. అధిక ఫీజులు వసూలు చేసే తల్లిదండ్రులు మాకు ఫిర్యాదు చేయాలి. పాఠశాలలో పుస్తకాలు అమ్మితే చర్యలు తప్పవు,

# ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి


వివరాలు 2లో

అల్వాల్, జూన్28 (నినాదం న్యూస్): ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారంఇందిరా గాంధీ చౌరస్తాలో నిరసన తో బైఠాయించిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి . కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, ఎన్నో సంవత్సరముల నుండి ఇందిరా గాంధీ చౌరస్తా పరిసర ప్రాంతా లు గంటల కొద్ది ట్రాఫిక్ జామ్ అవుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# ముస్తఫాపూర్ ఎంఎస్‌పి గ్రామ అధ్యక్షునిగా కనకం రాజేష్



భీమదేవరపల్లి జూన్ 28 (నినాదం న్యూస్) : హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముస్తఫాపూర్ గ్రామంలో మహాజన సోషలిస్ట్ పార్టీ అధ్యక్షులుగా కనకం రాజేష్ ను ఎన్నుకున్నట్లు ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు బండారి సురేంద్ర మాదిగ తెలిపారు. అధికార ప్రతినిధిగా మాడుగుల సుధాకర్, ఉపాధ్యక్షుడిగా గంగారపు ప్రభుదాస్, ప్రధాన కార్యదర్శిగా సర్జన్, సాయి, కార్యదర్శిగా ఎడ్ల సుధాకర్, మాదిగ యువసేన గ్రామ అధ్యక్షునిగా రెంటాల రాహుల్ , ప్రభుదాస్, చంద్రమౌళి లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ జూలై 7న ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆత్మగౌరవ కవాతు నిర్వహించబోతున్నామని ఈ కార్యక్రమానికి మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ స్థలంలో ప్రభుత్వ కార్యాలయం ఉపయోగించుకోవాలి

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, జూన్ 28 (నినాదం న్యూస్):** ఓల్డ్ ఆల్వాల్ భవాని నగరంలో చిన్నన్న తోట మేకల బండ ప్రాంతాన్ని పరిశీలించిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సర్వే నెంబరు రెండులో రెండు ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నందున అధికారక భవనాలు రిజిస్ట్రేషన్ ఆఫీసు ఎమ్మార్వో ఆఫీసు లు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గత ఎన్నో ఏళ్లుగా ఎమ్మార్వో ఆఫీస్ అద్దె ఉంటుందని సర్వే నంబర్ రెండులో రెండు ఎకరాల స్థలము ఉన్నందున ప్రభుత్వం సబ్ రిజిస్టర్ కార్యాలయం. ఎమ్మార్వో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, వియన్ రాజు, శరన్ గిరి, కన్న. నాయకులు పాల్గొన్నారు.

## మేడిపల్లి సత్యమును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మృత్యుంజయం



**చొప్పదండి జూన్ 28(నినాదం న్యూస్)** చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి రూపాదేవి మృతిచెందగా, శుక్రవారం హైదరాబా దులోని అల్వాల్ లో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యమును మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ టీపీసీసీ సీనియర్ రాష్ట్ర అధికార ప్రతినిధి,డిసిసి ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షులు కటుకం మృత్యుంజయం, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు దిండిగాల మధు , చొప్పదండి మండల పాత్రికేయులు పరామర్శించి ఎమ్మెల్యే సతీమణి రూపాదేవి మృతిపట్ల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి, ముత్యం శంకర్, పాత్రికేయులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి దారి దోపిడి చేసిన నిందితులు అరెస్ట్



**మెట్ పల్లి.జూన్28.నినాదం ప్రతినిధి:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని ఐదు రోజుల క్రితం తేదీ 23న అర్ధరాత్రి సమయంలో రాజేశ్వర్రావుపేట్ గ్రామ శివారులో ఆగి ఉన్న లారీ దగ్గరికి వెళ్లి లారీ డ్రైవర్ ని కొట్టి అతని చేతిలో ఉన్న ఫోను డబ్బులు తీసుకొని పారిపోయారు. దారి దోపిడికి పాల్పడ్డట్టు గమనించిన లారీ డ్రైవర్ దగ్గరలో ఉన్న ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ వెళ్లి ఫిర్యాదు ఇచ్చాడు. ఫిర్యాదు ఇచ్చిన వెంటనే ఎస్సై అనిల్ దారి దోపిడి కింద కేసు నమోదు చేశారు. తదుపరి విచారణ ఇన్వెస్టిగేషన్ మెట్ పల్లి సిఐ నిరంజన్ రెడ్డి చేసి ఈరోజు నిందితులను పట్టుకున్నారు %రా%1 ఏనుగు వంశీ %తీ/శీ% మేడిపల్లి %రా%2 శివరాత్రి గణేష్ %తీ/శీ% భీంగల్ %రా% 3 మేడిపల్లి శివ %తీ /శీ% మేడిపల్లి లను పట్టుకొని నిందితుల నుండి మూడు సెల్ ఫోన్లు 8 వేల రూపాయల నగదు రికవరీ చేసి రిమాండ్ కు తరలించారు.

## ప్రభుత్వ బడులలో సమస్యలను పరిష్కరించండి

### -ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి బేగరి మహేష్



**చేవెళ్ల జూన్ 28(నినాదం న్యూస్):** ప్రభుత్వ బడులు సమస్యలకు నిలయంగా మారాయని, సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి బేగరి మహేష్ పేర్కొన్నారు.శుక్రవారం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బేగరి ప్రభాకర్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి బేగరి మహేష్, రాష్ట్ర మీడియా కార్యదర్శి పాన గారి యాదగిరి పాల్గొని చేవెళ్ల మండల కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలోని ఏవో గారికి విద్యార్థుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ బడులలో పూర్తిస్థాయిలో కల్పించాలని డిమాండ్ చేశారు. గురుకుల, కేజీవిపి, మోడల్ పాఠశాలల్లో సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. విద్యాధికారులు నిర్లక్ష్యం వీడి ప్రభుత్వ బడులలోని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి అన్నారు. అదేవిధంగా ప్రైవేటు పాఠశాలల్లోని ఫీజుల దోపిడీని అరికట్టాలి అన్నారు. యదేచ్చగా దుస్తులు పుస్తకాలు అమ్ముతున్న (డి ఈ ఓ, ఎం ఈ ఓ) లు నిమ్మకు నీరు ఎత్తినట్టు వ్యవహరించడం సరికాదన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం, విద్యాధికారులు విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల న్నారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కోశాధికారి ఏంజాల వినోద్, చేవెళ్ల మండల అధ్యక్షులు మల్లెపల్లి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు కావలి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలి

### మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చొక్కంపేట ఆంజనేయులు



**చేవెళ్ల జూన్ 28 (నినాదం న్యూస్ ):** దళిత విద్యార్థి బేగరి యాదగిరిపై దాడి చేసిన నిందితుని వెంటనే అరెస్టు చేయాలని మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చొక్కంపేట ఆంజనేయులు అన్నారు. శుక్రవారం షాబాద్ పట్టణ కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ షాబాద్ మండలంలోని కేసారం గ్రామంలో దళిత విద్యార్థి బేగరి యాదగిరిని దొంగతనం చేసాడనే సాకుతో ఉద్దేశ పూర్వకంగా అగ్రకుల అహంకారంతో రెచ్చిపోయిన అదే గ్రామానికి చెందిన పోలీస్ మధుసూదన్ రెడ్డి, జగన్ మోహన్ రెడ్డిలు కలిసి విద్యార్థి యాదగిరిపై దాడి చేస్తూ విచక్షణ రహితంగా చితకబాధారు. కాబట్టి నిందితులను వెంటనే అరెస్టు చేసి రిమాండ్ కు పంపాల్సిన పోలీసులు ఆలస్యం చేస్తుండడం వలన నిందితులు యధావిధిగా అదే గ్రామంలో తిరుగుతూ బాధితులను భయభ్రాంతులకు గురి చేయడం జరుగుతుంది. అలాగే బాధితులకు రక్షణ కల్పించడానికి పోలీసులు వెంటనే బాధిత కుటుంబానికి నలుగురు ( కానిస్టేబుల్స్ ) పోలీసులను పికెటింగ్ ఇవ్వాలి. అంతేకాకుండా ఈనెల 22వ తేదీన బాధితులు దరఖాస్తు చేయగా 24వ తేదీన రాత్రి 9 గంటల సమయంలో నిందితులపై కేసు నమోదు చేయడం జరిగింది. ఇప్పటికీ వారిని అరెస్టు చేయకపోవడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదు. ఇప్పటికైనా నిందితులను వెంటనే అరెస్టు చేయకపోగా కేసును ఉద్దేశ పూర్వకంగా తప్పుదు సమాచారం ఇస్తూ నిర్లక్ష్యం చేస్తే పోలీసులపైన కూడా ఉన్నాధికారులకు పిర్యాదు చేస్తామని తెలిపారు. అంతే కాకుండా భాధితులకు న్యాయం జరిగే వరకు ఉద్యమిస్తూ పోరాడుతామనీ అవసరమైతే దళిత సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని అన్నారు.

## ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి





**అల్వాల్, జూన్28 (నినాదం న్యూస్)** ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఇందిరా గాంధీ చౌరస్తాలో నిరసన తో బైఠాయించిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి . కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, ఎన్నో సంవత్సరముల నుండి ఇందిరా గాంధీ చౌరస్తా పరిసర ప్రాంతా లు గంటల కొద్ది ట్రాఫిక్ జామ్ అవుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరా గధీ స్టార్ట్ పక్కనగల కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి విలేకరుల సమావేశంలో తెలిపారు. ట్రాఫిక్ పోలీస్ అధికారులతో టౌన్ ప్లానింగ్ అధికారి రాజేందర్ తో కలసి ట్రాఫిక్ సమస్యలు తెలుసుకున్నారు. ఫుట్ పాత్ లను ఆక్రమించుకున్న స్థలాలను క్లియర్ చేసి ట్రాఫిక్ సమస్యలను తొలగించాలని అధికారుల ను కోరారు .ఇందిరాగాంధీ చౌరస్తా ను వెడల్పు చేసేందుకు అనుమతి ఉందని ,దానిని అమలు పరుచుటములో అధికారులు విఫలమయ్యారని దానికోసమే నిరసన వ్యక్తం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధోలిరమేష్, సురేష్ సేవా సమితి అధ్యక్షుడు నార్ల సురేష్, ఢిల్లీ పరమేష్ మల్లేష్ గౌడ్, వి.ఎన్.రాజు ,పవన్ ,కన్న గౌడ్ , రాజేందర్, యాదగిరి గౌడ్, సత్యనారాయణ ,రాజు, శరణ్ గిరి, రాజేందర్ యాదవ్, సులోచన, శారద. ఎమ్మెల్యే పి ఏ లు. స్వామి. వేణు. భారీ ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువత మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

## అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్



**పాలేరు జూన్ 28(నినాదం న్యూస్):** యువత మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకుని, ఉద్యోగావకాశాలు పొందాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. శుక్రవారం కూసుమంచి మండలం పాలేరు లోని బి.వి. రెడ్డి ఫంక్షన్ హాల్లో తెలంగాణ యువజన సర్వీసుల శాఖ, టిజిఎస్ టిఇపి, హైదరాబాద్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాను అదనపు కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేలాదిమంది యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు వివిధ కంపెనీలు మెగా జాబ్ మేళా ను నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, మెగా జాబ్ మేళాకు వచ్చినవారు ఉద్యోగావకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. హైదరాబాద్, వరంగల్ తో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన 65 పైగా కంపెనీలు, 5000 పైగా ఉద్యోగావకాశాలను కల్పించేందుకు జాబ్ మేళాను నిర్వహిస్తున్నా యని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఒక ఫ్రెషర్ కి ఆఫ్ క్యాంపస్ ద్వారా ఇది మంచి అవకాశమని అన్నారు. ఎక్కడ అవకాశాలు ఉంటే, అక్కడకి వెళ్ళడానికి సిద్ధంగా ఉండాలని, వచ్చిన ఏ చిన్న అవకాశమైనా విడిచి పెట్టక, ఒక్కో మెట్టు ఎదుగుతూ, లక్ష్యం చేరాలన్నారు. ప్రతి ఉద్యోగం ఒక పాఠం వంటిదని, ప్రతి ఉద్యోగంలో ఎంతో నేర్చుకోవచ్చని, నైపుణ్యం, అనుభవం పొంది కెరీర్ పరంగా ఎదగాలన్నారు. ఇప్పుడు పొందే ఉద్యోగాలతో ఉపాధి పొందుతూ, మన కాళ్ళ మీద మనం నిలబడి, ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధం కావాలన్నారు. యువత, విద్యార్థులు అర్హతలను బట్టి ఉద్యోగావకాశాలను పొందాలన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చేతుల మీదుగా మెగా జాబ్ మేళాలో ఆర్డర్ పొందిన ఆఫర్ లేటర్లను అందజేశారు. ఇట్టి మెగా జాబ్ మేళా కు 2014 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా, వివిధ కంపెనీలకు 571 మంది యువత ఎంపికయి, నియామక ఉత్తర్వులు పొందారని, 1043 మంది యువత మొదటి రౌండ్ ఇంటర్వ్యూ పూర్తి చేసుకొని, రెండో రౌండ్ ఇంటర్వ్యూకి అర్హత పొందినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఉద్యోగా అభ్యర్థు లకు శు భాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జెడ్పి సిఇఓ ఎస్. వినోద్, జిల్లా యువజన సర్వీసులు, క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, జిల్లా పౌరసంబంధాల అధికారి ఎం.ఏ. గౌస్, కూసుమంచి ఎంపిపి బి. శ్రీనివాస్, ఎంపిడిఓ వేణుగోపాల్ రెడ్డి, సిఐ జనార్ధన్, వివిధ కంపెనీల ప్రతినిధులు, ఉద్యోగార్థులు పాల్గొన్నారు.

# పివి జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి పొన్నం

## పాల్గొన్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య





**భీమదేవరపల్లి జూన్ 28 (నినాదం న్యూస్)** మాజీ ప్రధాని భారతరత్న పీవీ నరసింహారావు 103వ జయంతి సంధర్భంగా ఆయన స్వగ్రా మం భీమదేవరపల్లి మండలం వంగరలోని ఆయన నివాసంలో పీవీ విగ్రహానికి పూల మొదలు వేసి నివాళులర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, వరంగల్ మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ,పీవీ నర్సింహారావు చేసిన సంస్కరణలు,ఆయన పాలన దక్షత పై కొని యాడిన మల్లన్న ఇక్కడికి రావడానికి అవకాశం కల్పించిన మాజీ సీఎం కేసీఆర్ కి ధన్యవాదాలు ఎందుకంటే నన్ను బంధించి చెంచల్ గూడ జైల్లో ఉన్నప్పుడు పీవీ నరసింహారావు గురించి తెలుసు కున్న ఎప్పుడైనా ఆయన స్వగ్రామం వెళ్ళాలని అప్పుడే అనుకున్న అని అన్నారు. నిన్న ఇంగ్లాండ్ 103 కొట్టింది... నేడు పీవీ నరసింహారావు 103వ జయంతి అని అన్నారు. మైనార్టీలో వున్న ప్రభుత్వాన్ని నడిపిన దమ్మున్న వ్యక్తి పీవీ




నరసింహారావు అని గుర్తు చేశారు. ఇప్పుడు పూర్తి స్థాయిలో వున్న ప్రభుత్వాన్ని నడపడం కోసం కెసిఆర్ నుండి నేటి వరకు తంతు కొనసాగు తూనే ఉంది అని వ్యంగ్యంగా అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,పీవీ నరసింహా రావు మనందరికీ ఆదర్శంఅన్నారుపీవీ అంటే ప్రపంచం మొత్తంలో అపరమేదవి అని కొనియా డారు. పీవీ ఇంట్లో జయంతి వేడుకలు నిర్వహిం చుకోవడం చాలా ఆనందంగా వుంది ఇక్కడ వేడుకలతో పాటుగా ఇక్కడి గ్రామ సమస్యలు తెలుసుకొని పరిష్కారం దిశగా పని చేయవచ్చు అని అన్నారు. పీవీ నరసింహారావు కి 14భాషలు కాదు 15వ భాష మౌనం గా ఉండడం కూడా తెలుసు అని సభలో హాస్యం పండించారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుండి చొక్కా రావు,వెంకటస్వామి తో నేను శిష్యరికం చేసిన వారితో పీవీ కి అత్యంత సన్నిహితం వుంది అని గుర్తు చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గం నిర్లక్ష్యానికి గురైంది. ఎన్నికల సమయంలో నేను మాట ఇచ్చిన ఇక్కడి ప్రజలు ఎక్కడికైనా వెళితే మిది ఎక్కడ అంటే హుస్నాబాద్ నియోజకవర్గం అని చెప్పుకునేలా. మీ ఎంఎల్ఏ పొన్నం ప్రభాకర్ అని గర్వంగా చెప్పుకునేలా పని చేస్తా అని పునరుద్ఘాటించారు. కెసిఆర్ పులి నోట్లో తలకాయ పెట్టి తెలంగాణ రాష్ట్రం సాదించినం అని అంటాడు కానీ... పార్ల మెంట్లో మా పోరాటం లేనిది రాష్ట్రం సాధ్యం కాలేదు అది గుర్తు పెట్టుకోవాలి అని అన్నారు. పీవీ కూతురు సెక్రటేరియట్ లో ఎదురు పడితే నేను అక్క రా అని స్వయంగా తీసుకువెళ్ళి మీరు మా పీవీ కూతురు. రాజకీయాలతో సంబంధం లేదు అని సన్మానం చేశాం అని గుర్తు చేశారు.

# గ్రామాల్లో గంజాయి, బెల్ట్ షాపులు, అక్రమ ఇసుక పై ఉక్కు పాదం

## వీడీసీలు వేలం పాటలు చేపడితే కఠిన చర్యలు: మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి

**మెట్ పల్లి.జూన్28.నినాదం ప్రతినిధి:** మెట్ పల్లి సిఐ ఎ.నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన, అసాంఘిక కార్యకలాపాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని అన్నారు. శుక్రవారం స్థానిక ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని మెట్ పల్లి,మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల్లోని గ్రామాల్లో గంజాయి, డ్రగ్స్ వంటి పదార్థాలను విక్రయించిన,సేవించిన వారిపై ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు. గ్రామాల్లో వీడీసీలు ఆదిపత్యం చెలయించి బెల్ట్ షాపు, అక్రమ ఇసుకకు (టెండర్లు) వేలం పాటలు నిర్వహించి అనధికారికంగా కార్యక్రమాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. గోదావరి నది నుంచి వాగుల నుంచి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే వాహనాల యజమానులతో పాటు డ్రైవర్ల పై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదు దారులు మధ్యవర్తులు అవసరం లేకుండా నేరుగా వచ్చి సమస్యను పోలీస్ ల దృష్టికి తీసుకువచ్చి న్యాయం పొందాలని అంతేకాకుం డా. గ్రామాల్లో పెద్దమనుషులు పంచాయతీలు నిర్వహించి ఇబ్బందులకు గురి చేసిన వారిపై కూడా చర్యలు తప్పవు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై, అసాంఘిక కార్యకలాపాలను చేపట్టే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.




# శతాధిక కవి సమ్మేళన గోడపత్రిక ఆవిష్కరణ



**మునగాల,జూన్28(నినాదం న్యూస్):** మునగాల మండల పరిధిలోని నరసింహపురం గ్రామంలో ఈ నెల 30న డాక్టర్ కత్తిమండ ప్రతాప్, జాతీయ కన్వీనర్,కొల్లి రమావతి ,జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణంల పర్యవేక్షణలో శ్రీసాయి బాలాజీ ఫంక్షన్ హాల్ సూర్యాపేటలో శ్రీ శ్రీ కళా వేదిక సూర్యాపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరగనున్న 136వ శతాధిక కవి సమ్మేళన కార్యక్రమ గోడ పత్రికను శుక్రవారం విడుదల చేశారు. శ్రీ శ్రీ కళావేదిక సూర్యాపేట జిల్లా శాఖ అధ్యక్షులు పోతుగంటి వీరాచారి మాట్లాడుతూ.. చిన్న చూపుచూడబడుతున్న తెలుగును వెలుగులోకి తీసుకురావడమేగాక, మరుగున పడుతున్న గ్రామీణ కవులను, సాహిత్యాన్ని ప్రపంచానికి తిరిగి పరిచయం చేయడమే ప్రధాన ఉద్దేశ్యంగా పనిచేస్తుందనితెలియజేశారు. ఐఎస్ఓ గుర్తింపు పొంది, ప్రపంచంలోనే అతిపెద్ద అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థగా 28 ప్రపంచ రికార్డులను సాధించడమే గాక, ఎలాంటి ప్రవేశ రుసుము లేకుండా ప్రతినెలా సాహిత్య క్రతు వు, నిరంతర సాహితీ యజ్ఞం చేస్తూ ప్రతిభ మీది పట్టాభిషేకం మాది అనే నినాదంతో పనిచేస్తున్న ఏకైక అంతర్జాతీయ సంస్థ మన శ్రీ శ్రీ కళావేది కయని జిల్లా ప్రధాన కార్యదర్శి లింగాల కవిత అన్నారు. ఈ కార్యక్రమం లో సామాజిక ఉద్యమకారులు వేమూరి సత్యనారాయణ, బారి లక్ష్మయ్య, బొమ్మ శీను, అల్లి కనకారావు,అయినాల వాసు, బాలిన నాగేశ్వరరావు, చెరువుపల్లి గోపి,వీరబోయిన వినోద్,ఉమ్మి నాగరాజు, తోకల నాగు,శ్రీను దాసోజు,మణి, బ్రహ్మ చారి, బొమ్మ ఎలమంచయ్య, మీసాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీలంక బస్తీ వాసుల సమావేశానికి ఎమ్మెల్యే శ్రీ గణేష్ హాజరు



**అల్వాల్, జూన్ 28 (నినాదం న్యూస్)** కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలో వార్డు-2 శ్రీలంక బస్తీలో బస్తీ వాసులు ఏర్పాటు చేసిన సమావే శానికి హాజరైన కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీగణేష్ ,ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ బస్తీ వాసులు ఏర్పాటు చేసిన సమావేశానికి రావడం మీ అందరినీ ఇక్కడ ఒకే చోట కలుసుకోవడం చాలా ఆనందంగా ఉంది ఎన్నికలలో మీరందరూ కలిసికట్టుగా పని చేసి ఓటు వేసి మీ అందరికీ సేవ చేసే అవకాశం కల్పించినందుకు మీ అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను. అని ఎమ్మెల్యే శ్రీ గణేష్ కొనియాడారు. అనంతరం కాలనీవాసులు అందరు కలిసి ఎమ్మెల్యే గారికి సమస్యల గురించి వీధి దీపాలు,రోడ్డు సమస్య,నీటి సమస్య,డ్రైనేజ్,సీసీ కెమెరాలు ఏర్పాటు పెన్షన్స్,అర్హులైన వారికి రేషన్ కార్డ్స్, సమస్యలన్నీ వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ మన ప్రభుత్వంతో మాట్లాడి రేషన్ కార్డు . పెన్షన్స్ మంజూరు చేయిస్తానని అదేవిధంగా సమస్యలన్నింటిని సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత తొందరగా పరిష్కరించి మీ బస్తి అభివృద్ధికి తోడ్పడుతానని ఎమ్మెల్యే శ్రీ గణేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకుల అభిమానులు పాల్గొన్నారు.

# కాలే యాదయ్య కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకోవడాన్ని పునఃఆలోచించాలి

**-లేదంటే ఆమరణ నిరాహార దీక్ష చేస్తాం.**

**-నవపేట్ మండల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్.**



**చేవెళ్ల జూన్ 28(నినాదం న్యూస్):** టీఆర్ఎస్ ఎమ్మెల్యే కాలే యాదయ్య ను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవాడాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల అభిప్రాయాలను తెలుసుకోవాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరాఆలోచిం చాలని నవపేట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ అన్నారు. కాలే యాదయ్య కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకోవడం ను వ్యతిరేకిస్తూ, నవాబుపేట మండల కేంద్రంలో లిఆమరణ నిరాహారలి దీక్షకు కూర్చో బోతున్న అన్నారు. గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంతన్న యాదయ్యను పార్టీలోకి చేర్చుకోవడం పై పునరాలోచించుకోవాలి గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఎన్నో రకాలుగా హింసించిన కాలే యాదయ్యని పార్టీలోకి చేర్చు కోవడంలో పునరాలోచించుకో వాలి. చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. కార్యకర్తల అభిప్రాయాలు మనోభావాలను అధిష్టానం పరిగణలోకి తీసుకోవాలి రేపు ఉదయం 10 గంటలకు నవాబుపేట మండల కేంద్రంలో ఆమరణ నిరాహార దీక్షకు కూర్చోవడం జరుగుతుంది అధిష్టానం పునరాలోచించుకోవాలని, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నరని అన్నారు.

# పట్టణంలో పారిశుద్ధ్య పర్యవేక్షణ

**సమర్ధవంతంగా నిర్వహించేందుకు అదనపు బాధ్యతలు.**
**మున్సిపల్ కమిషనర్ ఎం.డి యూసుఫ్.**



**మిర్యాలగూడ, జూన్ 28(నినాదం న్యూస్):** మిర్యాలగూడ పట్టణంలో పారిశుధ్య పర్యవేక్షణ సమర్ధవంతంగా నిర్వహించేందుకు ఇద్దరికీ సమానంగా వార్డుల బాధ్యతలను అప్పగించామని స్థానిక మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్ శుక్రవారం విలేఖరులకు తెలిపారు. పట్టణంలోని 8,9,10,11,12,13,22, 23, 24, 25, 26, 27,28, 29, 30, 31, 32, 33, 34, 35, 36, 37, 38, 39,40,41,42,43,44,48 వార్డులను శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటం మణ పర్యవేక్షిస్తారని, అదేవిధంగా పర్యావరణ ఇంజనీర్ శ్వేత 1,2,3, 4,5,6,7,14,15,16,17,18,19,20,21,33,34,35,36, 37,38, 45,46,47 వార్డులను పర్యవేక్షించేలా బాధ్యతలను అప్పగించామన్నారు..

# ముగిసిన కల్లేపల్లి బంగారు మైసమ్మ తల్లి దేవస్థానం వేలం పాటలు

**దేవస్థానానికి సమకూరిన 22.50 లక్షల ఆదాయం**




**మిర్యాలగూడ, జూన్ 28(నినాదం న్యూస్):** దామరచర్ల మండలం కల్లేపల్లి లో ప్రసిద్ధిగాంచిన బంగారు మైసమ్మ తల్లి దేవస్థానం వద్ద శుక్రవారం దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కే. మహేంద్ర కుమార్ ఆధ్వర్యంలో పలురకాల విక్రయాలు, సేకరణ హక్కుల కై బహిరంగ వేలం పాటలు నిర్వహించారు. గతంలో కొన్ని విక్రయాలపై వేలంపాటను పూర్తి చేసిన దున్నపోతుల, కొబ్బరి చిప్పల, తలనీలాల సేకరణపై పాట దారులు సిండికేట్ గా మారడంతో రెండు సార్లు వాయిదా పడటం జరిగింది. ఎట్టకేలకు శుక్రవారం వేలంపాటలు సజావుగా జరగడంతో దేవాలయానికి 22.50 లక్షల ఆదాయం సమకూరినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి గుజ్జుల కొండారెడ్డి, చైర్మన్ బాష్యా నాయక్ లు తెలిపారు. సంవత్సర కాలపరిమితులతో జరిగిన వేలం పాటలలో దున్నపోతుల సేకరణకు 18.50 లక్షలు,కొబ్బరి చిప్పల సేకరణకు2 లక్షలు, తలనీలాల సేకరణకు 2లక్షలు చొప్పున పాటదారులు వేలం దక్కించుకున్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా వాడపల్లి ఎస్ఐ ఇరుగు రవికుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాలోత్ జనార్ధన్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ ఫాచ్చు నాయక్, నెహ్రూనాయక్, బీమా, కోటియా, శాంక్రియా, పూజారులు వెంకటేశ్వర్లు, రామ్మోహన్, లింగనాయక్ పాల్గొన్నారు.

# జైళ్ళ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవం వాయిదా

**ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేసిన అధికారులు.**

**ఉన్నతాధికారుల రాక రద్దు కావడంతో ప్రారంభోత్సవం వాయిదా.**




**జమ్మికుంట,జూన్ 28 (నినాదం న్యూస్):** హుజురాబాద్ జైల్ పరిధిలో జైళ్ళ శాఖ ఆధ్వర్యంలో నిర్మించడిన పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవం వాయిదా పడింది. శుక్రవారం ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేసిన అధికారులు ఆకస్మికంగా వాయిదా పడిందనడంతో వినియోగదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ప్రారంభోత్సవానికి జైళ్ల డైరెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ సౌమ్య మిశ్రా , ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ కిరణ్ బాబు, జిల్లా జైళ్ల అధికారి , హుజురాబాద్ జైల్ సూపరిండెంట్ గణేష్ పాల్గొనాల్సి ఉండగా అనివర్య కారణాల వల్ల డైరెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ అధికారిక సమావేశం ఉండడం వలన వాయిదా పడినట్లు తెలిసింది. ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ నిర్మాణ పనులు గత కొన్ని నెలలుగా నిర్మిస్తున్నారు.జైలు అధికారులు శుక్రవారం ఆ శాఖ ఫైలాన్ కూడా ఎగుర వేశారు. ప్రారంభోత్సవ సువర్ణావకాశం కోసం వినియోగ దారులు ఆశగా ఎదురు చూశారు. వరంగల్ కరీంనగర్ పట్టణాల్లో జైళ్ల శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న బంక్ ల లో కల్తీ లేని పెట్రోల్ అందిస్తున్నాయని ఇక్కడ కూడా ఇదే విధంగా ఉంటుందని ఆశ పడిన విని యోగదారుల ఆశలు అడియాశలు అయ్యాయని ప్రారంభోత్సవ వాయిదా పట్ల పలువురు అసహనం వ్యక్తం చేశారు . ప్రారంభోత్సవానికి స్థానిక జైళ్ల ఆవరనలో అన్ని ఏర్పాట్లు చేసిన తర్వాత వాయిదా పడిందన్న వార్త తీవ్ర అసంతృప్తి కలిగించింది. ఈ విషయం పై స్థానిక జైల్ సూపరెంటెండెంట్ గణేష్ మాట్లాడుతూ డైరెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ అధి కారిక, అత్యవసర సమావేశానికి హాజరుకానున్న కారణంగా రాలేక పోయినందుకు వాయిదా పడిందని వారం రోజుల్లో ప్రారంభోత్సవం జరుగుతుందని గణేష్ తెల్పారు.వినియోగ దారులు కొందరు పెట్రోల్ కోసం వచ్చి తిరిగి నిరాశ తో వెల్లిపోవడం కన్పించింది.

# వ్యర్థాల సేకరణలో మున్సిపల్ ఆదాయానికి భారీగా గండి

**చికెన్ వ్యర్థలలో మునిసిపల్ ఉద్యోగుల చేతివాటాం**

**నెలలో 7 లక్షల ఆదాయం సిబ్బంది జేబుల్లోకి,చేపల పెంపకం దారులకు అమ్మకం. చేపలకు ఆహారంగా వ్యర్థ పదార్థాలు**
**సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం**




**కరీంనగర్, జూన్ 28(నినాదం న్యూస్):** కరీంనగర్ పట్టణంలోని చికెన్ వ్యర్థాల సేకరణకు టెండర్ పిలవాలని, మున్సిపల్ ఆదాయానికి గండి కొట్టే విధంగా కొంతమంది ముఠాగా ఏర్పడి అక్రమ సంపాదిస్తున్నారని, మున్సిపల్ ఆదాయానికి గండి కొట్టే విధంగా వ్యవహరిస్తున్న అక్రమార్జనను అరికట్టాలని డిమాండ్ చేస్తూ సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం మాట్లాడుతూ నగరంలోని చికెన్ సెంటర్లలో వ్యర్థాలను మేయర్ అణువాయులు సేకరించి ఆంధ్ర ప్రదేశ్, ఇతర జిల్లాలకు అమ్ముకుంటున్నారని అన్నారు. కొద్దిమంది ముఠాగా ఏర్పడి కోడి కాళ్లు,తలలు ఇతర వ్యర్థాలు సేకరించి వారానికి సుమారుగా 5 నుండి 7 లక్షల రూపాయల వరకు సంపాదిస్తు న్నారని, మున్సిపల్ టెండర్ వేసి సేకరించడం ద్వారా నగరపాలక సంస్థ అభివృద్ధికి నిధులు చేకూరుస్తాయని అన్నారు. వెంటనే మున్సిపల్ కమిషనర్ స్పందించి టెండర్ నిర్వహించాలని కోరారు. అలాగే నగరంలోని పలు ఆసుపత్రులలో,చికెన్, మటన్ సెంటర్లలోని పనికిరాని వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేస్తున్నారని, దీని మూలంగా వర్షానికి తడిసి దుర్వాసన వస్తుందని,మరి కొంతమంది మున్సిపల్ చెత్త బండిలో వేస్తున్నారని, ఇలాంటి వారిని గుర్తించి జరిమానులు విధించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం అందించిన వారిలో నగర కమిటీ సభ్యులు పున్న%శీ% రవి, నాయకులు చెలికాని శ్రీనివాస్ అన్నారు.

# శిథిలావస్థలో ఉన్న ఓపెన్ జిమ్‌లో కొత్త పరికరాలు ఏర్పాటు చేయాలి

**మున్సిపల్ కమిషనర్‌కు ఆప్ నేతల వినతి**

**మిర్యాలగూడ, జూన్ 28:-(నినాదం న్యూస్ )**మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధి ఎన్ఎస్పి క్యాంపు రాజీవ్ గాంధీ స్టేడియంలో జిమ్ పరికరాలు మొత్తం శిథిలావస్థలో ఉన్నదని మెరుగు పరచాలని ఆమ్ ఆద్మీ పార్టీ తరపున మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్ కి శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. కమిషనర్ వెంటనే స్పందించి మునిసిపల్ ఇంజనీర్ ని స్టేడియంలో ఉన్న జిమ్ సందర్శించి వెంటనే పరికరాలను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.



పాత జిమ్ శిధిలా వ్యవస్థలో ఉండగా కోసం

పనిని ప్రారంభించాలని మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకుని వెళ్ళగా వెంటనే మున్సిపల్ ఇంజనీర్ ను ఎన్ఎస్పీ క్యాంప్ పరిధిలో గల రాజీవ్ గాంధీ స్టేడియంలో ఉన్న జిమ్ ను సందర్శించి వెంటనే మరమ్మతులు చేస్తానని హామి ఇచ్చారని చెప్పారు. కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎండి. ఖుతుబుద్దిన్, పట్టణ నాయకులు బెజ్వాడ ప్రవీణ్ కుమార్, కీర్తి అశోక్ పాల్గొన్నారు.

# అడవిదేవులపల్లి కస్తూర్బా గాంధీ పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభించాలి

**ఆర్డీఓ శ్రీనివాస రావు కు వినతిపత్రం సమర్పించిన ఎస్ఎఫ్ఐ**

**మిర్యాలగూడ, జూన్ 28:-(నినాదం న్యూస్ )** అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల నూతన భవనాన్ని వెంటనే ప్రారంభించాలని ఆర్డిఓ జి.శ్రీనివాస్ రావుకు ఎస్ఎఫ్ఐ నాయకులు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జగన్, సైదానాయక్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై 15 రోజులవుతున్న కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థినిల సమస్యల పరిష్కారానికి మార్గం చూపకపోవడం బాధాకరమన్నారు.




కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు చెందిన 250 మంది విద్యార్థి

నిలు చదువుతున్నారన్నారు. సొంత భవనం ప్రారంభం కాకపోవడం వల్ల ఇరికిరుకు గదులలో విద్యను అభ్యసిస్తున్నారన్నారు సరిపడ మౌలిక సదుపాయాలు లేక విద్యార్థినిలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని నూతన భవనాన్ని త్వరగా ప్రారంభించాలని లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ కార్యదర్శి సుమాన్, అనిల్, అజయ్, సిపాయి, కార్తీక్ పాల్గొన్నారు.

# జిల్లాలో కార్పొరేట్ పాఠశాలల ఫీజుల దోపిడి అరికట్టాలి

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 28 (నినాదం న్యూస్):** ఫీజుల రూపంలో విధ్యార్థుల తల్లిదంద్రులను దోపిడి చేస్తున్న కార్పొరేట్ పాఠశాలల దోపిడిని అరికట్టాలని జాతీయ విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కేంద్రంలో శుక్రవారం కార్పొరేట్ పాఠశాలల దిష్టిబొమ్మ దహణం చేశారు. ఈ సందర్భంగా జాతీయ విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేరాల వంశీ మాట్లాడుతు విద్యా సంవత్సరం ప్రారంభమైన తరుణంలో కార్పొరేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి యాజమాన్యాలు వారి ఇష్టానుసారంగా ప్రతి సంవత్సరం ఫీజులు పెంచుతు తల్లిదంద్రుల రక్తాన్ని జలగల్లా పీలుస్తున్నాయని,దానికి తోడు పుస్తకాలు, స్టేషనరీ,దుస్తులను విక్రయిస్తు పాఠశాలలను కార్పొరేట్ సూపర్ మార్కెట్ లుగా తయారుచేసి అంగట్లో సరుకులు అమ్మినట్లు విద్యను వ్యాపారం చేసి అమ్ముతున్నారని ఆరోపించారు. కార్పొరేట్ పాఠశాలల దోపిడి హద్దు అదుపు లేకుండా సాగుతుందని,ఇంత జరుగు తున్నా జిల్లా అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరించడం శోచనీయమని,ఈ తతంగమంతా పూర్తిగా అధికారుల కనసన్నల్లోనే జరుగుతుందని ఆయన అన్నారు. ఈ



దోపిడీ విషయమై జిల్లా విద్యార్థి సంఘాలు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకోకపోవడం జిల్లా విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కార్పొరేట్ పాఠశాలలు వసూలు చేస్తున్న అధిక ఫీజులు, పుస్తకాల ధరలపై నియంత్రణ చట్టం చేసి విద్యార్థుల తల్లిదం డ్రులకు ఫీజుల భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు సురేష్,బాలాజీ,నరేష్, రాకేష్,హరీష్,నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాయ్ కాగ్ అధ్వర్యంలో టెలికాం వినియోగదారులకు అవగాహన సదస్సు.

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 28(నినాదం న్యూస్ ):** కొమురంబీమ్ ఆసిఫాబాద్ జిల్లా,సిర్పూర్ కాగజ్‌నగర్, విద్యాదరి హైస్కూల్ లో 29జూన్ 2024న తెలంగాణ రాష్టం టెలికాం వినియోగాదారులకు అవగాహనా సదస్సు నిర్వహించనున్నట్లు ట్రాయ్ కాగ్ తెలంగాణా రాష్ట్ర సభ్యురాలు కల్లెపు శోభారాణి తెలిపారు. టెలికాం వినియోగదారుల హక్కులు, వారి ప్రయోజనాలు కాపాడేందుకు భారత టెలికాం ప్రాధికారత సంస్థ ప్రధాన భూమిక పోషిస్తుంది. శనివారం మధ్యాహ్నం 2-30 గంటలకు 29జూన్2024 తేదిన కొమురంబీమ్ ఆసిఫాబాద్ జిల్లా, సిర్పూర్ కాకజ్ నగర్ పట్టణం, విధ్యాదర్ హైస్కూల్ తెలంగాణ రాష్టం నందు వివిధ టెలికాం సెల్యులార్ సంస్థల ప్రతినిధులతో అవాహగన సదస్సు ఉంటుందని,ఈ సందర్భంగా వినియోగదారులు వివిధ టెలికాం సంబదిత సందేశాల నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వరంగ సంస్థ బి.ఎస్.ఎన్.ఎల్ తో పాటు ఎయిర్ టెల్, ఓడాఫోన్, రిలియన్స్, జీయో,



ఐడియా మరియు తదితర సంస్థల సేవలు అందిస్తున్నాయని పేర్కొన్నారు. ఎవరికీ పిర్యాదులు చేయాలనే అంశాలపై సదస్సు నిర్వహిస్తున్నాము అని అన్నారు. ఈ సదావకశాన్ని ప్రతి ఒక్క టెలికాం వినియోగదారులు, విద్యార్థులు, ఎన్.జి.ఓ ప్రముకులు, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ తమ సందేహాలను నివృత్తి చేసుకొని మరిన్ని నాణ్యమైన సేవలు పొందే ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు అని ఆమే తెలిపారు.

# డిల్లీలో అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం...

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 28 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి కన్నాల గ్రామపంచాయతీ పరిధిలో అనేక మంది ప్రాణాలు బలిగొంటున్న హైవే యూటర్న్ ను మూసివేసి అమాయకులు ప్రాణాలు కాపాడాలని బెల్లంపల్లికి చెందిన న్యాయవాది మాదరి రాకేష్ డిల్లీ లో పలువురు అధికారులు,నాయకులకు వినతి పత్రాలు అందజేస్తు పోరాటం చేస్తున్నారు. అదేవిధంగా డిల్లిలోని తెలంగాణ భవనంలో శుక్రవారం బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి తన నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎంతోమంది ప్రాణాలను



బలితీసుకున్న కన్నాల హైవే యూ టర్న్ ను హైవే అథారిటీ అధికారులు వెంటనే మూసి వేయాలన్నారు. అంతేకాకుండా కన్నాలలోని అనుమతులు లేని అక్రమ వెంచర్ లు,అక్రమ



మద్యం దుకాణంపై కూడా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

# గాంధీ హంతకులకు వత్తాసు పలికేవాళ్లకు పాలించే హక్కు ఉండొచ్చా...

**బిజెపి, ఆర్ఎస్ఎస్‌లు బారిస్టర్ అసదుద్దీన్ ఓవైసీ రాజీనామా కోరడం హాస్యాస్పదం**

**ఎంఐఎం అధినేత నివాసంపై దుండగుల దాడిని ఖండించిన గులాం అహ్మద్ హుస్సేన్**

**కరీంనగర్, జూన్ 28(నినాదం న్యూస్):** జాతిపిత మహాత్మాగాంధీని చంపిన హంతకులకు వత్తాసు పలుకుతూ, గాడ్సేను స్మరించే వారు, పొగిడే వాళ్లు దేశాన్ని పాలించవచ్చు కానీ, మన దేశానికి కు ఫ్రెండ్లీ దేశమైన పాలస్తీనాకు మద్దతుగా జై పాలస్తీన్ అన్నందుకు ఆకాశం ఊడిబడ్డట్లు రాద్దాంతం చేసి తమ అధినేత, హైదరాబాద్ ఎంపీ బారిస్టర్ అసదుద్దీన్ ఓవైసీ నివాసం పై అర్ధరాత్రి దుండగులు దాడి చేయడం సిగ్గుమాలిన చర్యఅని, ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుసేన్ అభివర్ణించారు. ఎంఐఎం అధినేత బారిస్టర్ అసదుద్దీన్ ఓవైసీ నివాసం పై దుండగులు దాడి జరపడాన్ని శుక్రవారం పత్రిక ప్రకటనలో ఆయన ఖండించారు. గాడ్సే వారసులను దేశం నుంచి బహిష్కరించే దమ్ము ఉందా, కనీసం వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే ధైర్యం కేంద్ర ప్రభుత్వానికి ఉందా అని ప్రశ్నించారు. దేశం నుంచి ఇజ్రాయెల్ తో జరుగుతున్న యుద్ధంలో పాలస్తీనలో అమాయక ప్రజలు చనిపోతున్న నేపథ్యంలో యావత్తూ ప్రపంచ వ్యాప్తంగావివిధ దేశాధినేతలు నేతలు, ప్రజాస్వామిక వాదులు పాలస్తినాకు మద్దతు పలక లేదా అనే ప్రశ్నించారు. సోషల్ మీడియా వేదికగా విశ్వవ్యాప్తంగా ప్రజలు పాలస్తీనాకు మద్దతు పలికిన అంశాలు చూడ లేదా, వినలేదా అని ప్రశ్నించారు. ఇదే కోణంలో తమ అధినేత సైతం జైపాలస్తీన్ అని ఉంటారని, ఇందులో తప్పు ఏముందన్నారు. దేశంలో ఎన్నో సమస్య లను పక్కనపెట్టి, ఈ అంశాన్ని భూతద్దంలో పెట్టి బిజెపి, ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్ లు తమ ఉనికిని చాటుకునేందుకు రాజకీయ దుమారాన్ని సృష్టించడం సిగ్గుచేటు అన్నారు. తమ అధినేత ఓవైసీ రాజీనామాను కోరడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దేశంలో రాజ్యాంగ హక్కుల ఉల్లంఘన జరుగుతోందని దళిత ముస్లింలపై



బడుగు బలహీన వర్గాలపై దాడులు పెరిగిపోయా యని తమ అధినేత ఓవైసీ దేశంలోని పీడిత ప్రజల పక్షాన పార్లమెంట్ వేదికగా గొంతెత్తి ప్రశ్నించినందుకు, ప్రధాని మోడీ వైఫల్యాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లినందుకు గతంలో ఆయన నివాసంపై దాడులు చేశారని, ఉత్తరప్రదేశ్‌లో ఓవైసీ ప్రయాణిస్తున్న వాహనంపై కాల్పులు జరిపారని, ఇలాంటి పిరికిపందలు చేసే, తాటాకు చప్పుళ్లకు ఓవైసీ గొంతును నొక్కలేరన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో జాతీయ ఎన్నికల కమిషనర్ కార్యాలయం సమీపంలో, విపక్ష పార్టీకి చెందిన ఎంపీ నివాసం పై వరుస దాడులు చేస్తున్నప్పటికీ, పోలీసు యంత్రాంగం దాడులను అరికట్టడంలో, నిఘా వర్గాలు పసిగట్టడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఓవైసీ నివాసం వద్ద కట్టుదిట్టమైన మూడంచెల భద్రత వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# 30న వాకర్స్ ఇంటర్నేషనల్ సంఘాల అధ్యక్ష కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం

**వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 303 ఏరియా కో ఆర్డినేటర్ అన్నమనేని సుధాకర్ రావు.**



**కరీంనగర్, జూన్ 28(నినాదం న్యూస్):** కీశే. సుంకరి అల్వార్ దాస్ 1986లో వాకర్స్ ఇంటర్నేషనల్ ను స్థాపించినారు. ఈ వాకర్స్ ఇంటర్నేషనల్ అందరికి ఆరోగ్యం అనే కాన్సెప్ట్ నడుద్దాం నడిపిద్దాం ఆరోగ్యమైన సమాజం నిర్మిద్దాం అనే కాన్సెప్ట్ లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్ లాగా వాకింగ్ చేయుచూ సేవా కార్యక్రమాలు చేయాలనే సంకల్పంతో ప్రతి పౌరుడు నడకతో ఆరోగ్యం సాదించాలనే ఉద్దేశ్యంతో వాకర్స్ ఇంటర్నేషనల్ ఏర్పాటు చేయడం జరిగిందని వాకర్స్ ఇంటర్నేషనల్ ఏరియా కో ఆర్డినేటర్ అన్నమనేని సుధాకర్ రావు అన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ... వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 303 వరంగల్ జిల్లా కేంద్రంగా సుమారు 19 జిల్లాల పరిధిలో 75 సంఘాలతో తన సేవలందిస్తున్నదని ఈ డిస్ట్రిక్ట్స్ 303లో మన ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో 36 వాకర్స్ సంఘాలు ఏర్పాటు చేసినామని ఈ సంఘాల నుండి ఈ సంవత్సరం ఏర్పడినటువంటి 16 సంఘాల అధ్యక్ష , కార్యదర్శి , కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం ఏర్పాటు చేయుటకు స్థానిక అన్నమనేని గార్డెన్స్ కోతిరాంపూర్ లో ఈ నెల 30 ఆదివారం రోజున ఉదయం 9.30 గంటల నుండి నిర్వహించుటకు నిర్ణయించినామన్నారు. ఈ కార్యక్రమానికి వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 303 గవర్నర్ వాకర్స్ పచ్చిమట్ల ఎల్లాగౌడ్ , జిల్లా గవర్నర్ ఇన్స్టాలేషన్ ఆఫీసర్గా ఉంటారని ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొన్నం ప్రభాకర్ రవాణా , బీసి సంక్షేమ శాఖ మంత్రి , కవ్వంపెల్లి సత్యనారాయణ, మానకొండూర్ శాసన సభ్యులు, యాదగిరి సునీల్ రావు మేయర్, నగరపాలకసంస్థ, కాశ్మీర్ గడ్డ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు, జంగిలి ఐలేందర్ యాదవ్ తదితరులు పాల్గొంటున్నారు.

# జిల్లా ఎస్పీనీ సన్మానించిన ఎమ్మెల్యే



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 28(నినాదం న్యూస్ )** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ గా నూతనంగా బాధ్యతలు తీసుకున్న డివి శ్రీనివాస్‌రావునీ శుక్రవారం ఎస్పి కార్యాలయం లోని తన ఛాంబర్ లో ఎమ్మెల్యే కోవ లక్ష్మి, భాజపా సీనియర్ నాయకుడు, జడ్పీటిసిల ఫోరం జిల్లా అధ్యక్షులు అరిగెల నాగేశ్వరావులు మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సన్మానించారు,వీరి వెంట పిఏసిఎస్ ఛైర్మెన్ అలీబిన్ అహ్మద్,మాజి మార్కెట్ కమిటీ ఛైర్మన్ మల్లేష్ ,అమన్ తదితరులు ఉన్నారు.

# బాయిజమ్మ సాయి ట్రస్టు ఆధ్వర్యంలో సాయి భోజన్



**బెల్లంపల్లి జూన్ 28 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో కోలేటి ప్రతాప్ పుట్టినరోజు సందర్బంగా వారి ఆర్థిక సహకారంతో బాయి జమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయిభోజన్ ద్వారా అన్నదానం చేసినట్లు సనాతన ధర్మ బాయిజమ్మ సాయిభక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్టు వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్,రాజేశ్వరి లు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలుచోట్ల యాచకులకు,మానసికవికలాంగులకు, వృద్ధులకు,అనాథలకు, రోగులకు,పేదవారికి,అన్నార్తులకు భోజనం ప్యాకెట్లు పంచినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా ట్రస్టు మేనేజర్ బొద్దున సతీష్,ట్రస్ట్ సభ్యులు, కోలేటి ప్రతాప్,జాని తదితరులు పాల్గొన్నారు.

## క్రాప్ లోన్ పై అవగాహన సదస్సు



**మంథని జూన్ 28 (నినాదం న్యూస్):** మంథని మండలం గద్దలపల్లి గ్రామంలో శుక్రవారం ఎస్బిఐ బ్యాంక్ ఆధ్వర్యంలో క్రాఫ్ లోన్ పై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి రెన్యువల్ చేసుకున్నారని తెలిపారు. రెన్యువల్ చేసుకోవడం వల్ల ప్రజలకు చేకూరే ప్రయోజనాలను ప్రజలకు అర్థమయ్యే వివరించారు. క్రాఫ్ లోన్ లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ శ్రీనివాసరావు ఫీల్డ్ ఆఫీసర్ మహేష్ ఎఫ్ ఓ ఎస్ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## మంథని పట్టణంలోఫ్రైడేడ్రైడే



**మంథని టౌన్ జూన్ 28 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంథని మున్సిపల్ చైర్మన్ పెంద్రి రమ సురేష్ రెడ్డి అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ శుక్రవారం మంథని పట్టణంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగాఆమెమాట్లాడుతూ వారంలో ఒకరోజు ప్రతి శుక్రవారం వార్డులో ఉన్న ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ముందుకు వెళ్తున్నామనితెలిపారు .ఇందులో భాగంగా పట్టణంలోని బస్టాండ్ ఏరియా మార్కెట్ ఏరియాలతోపాటు వాగు గడ్డ, శ్రీపాద కాలనీ లలో మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, స్థానిక కౌన్సిలర్లు గుండ విజయ పాపారావు, వేముల లక్ష్మి సమ్మయ్య, మెస్మా ఆర్పిస్, ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లతో కలిసి నీరు నిల్వ ఉన్న కూలర్లు, కుండీలలో నిల్వ ఉన్న నీరును తొలగించి నిల్వ ఉన్న నీరు వలన కలిగే ప్రమాదాలను చెప్పి ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే మన చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలన్నీ శుభ్రంగా ఉంచుకోవాలని లేదంటే దోమల వలన వచ్చేడెంగ్యూ ,మలేరియా వంటి విష జ్వరాల బారిన పడే ప్రమాదం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### బోనాలకు నిధుల కోసం

# దరఖాస్తు చేసుకోండి

**వారం రోజుల్లో ముగియనున్న గడువు: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**కాప్రా, జూన్ 28(నినాదం న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ లలో బోనాలకు సంబంధించిన నిధుల కేటాయింపు కోసం నిర్వహణ కమిటీలు హబ్సి గూడ లోని ఆంజనేయ స్వామి దేవాలయంలో అప్లికేషన్ పత్రాలు ఈవో కి అందజేయాలని, వారం రోజుల్లో గడువు ముగియనుండటంతో బోనాలకు నిధుల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. గత సంవత్సరం దరఖాస్తు చేసుకున్న వారు కూడా మరల దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆశాడ బోనాల ఉత్సవాల కు అన్ని ఏర్పాటు చేస్తున్నట్లు త్వరలోనే రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.

# కారుకు చేతి ఇచ్చిన కాలే యాదయ్య

- **ఢిల్లీ కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఇంచార్జ్ దీపదాస్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన కాలే యాదయ్య**
- **దిక్కుతోచని స్థితిలో బిఆర్ఎస్, నాయకులు కార్యకర్తలు**



**చేవెళ్ల జూన్ 28 (నినాదం న్యూస్):** బీఆర్ఎస్కు షాక్ల మీద షాక్లు తగులుతున్నాయి. బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు రోజు రోజుకీ జోరందుకుంటున్నాయి. తాజాగా బీఆర్ఎస్ చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. శుక్రవారం దిల్లీలో ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి దీపాదాస్ మున్షీ సమక్షంలో ఆయన కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యే కాలె యాదయ్యకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దీంతో ఇప్పటివరకు ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో కాంగ్రెస్కు ఇప్పటివరకు ఉన్న 65 సభ్యుల బలం సీపీఐతో కలిపి 66కు చేరుకుంది. ఇప్పుడు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆరుగురు చేరడంతో 72కి సభ్యుల బలం పెరిగింది. దీంతో శాసనసభలో బీఆర్ఎస్కు 32 మంది, బీజేపీకి 8 మంది, ఎంఐఎం పార్టీకి 7 మంది ఎమ్మెల్యేలు సభ్యులుగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు :ముందుగా ఎన్నికల ఫలితాలు తర్వాత రెండు నెలల్లో దానం నాగేందర్ బీఆర్ఎస్ను వీడి కాంగ్రెస్ గూటికి చేరారు. ఆ తర్వాత భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఆ తర్వాత బీఆర్ఎస్లో సీనియర్ నేత స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సైతం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని, వరంగల్ ఎంపీగా తన కుమార్తె కడియం కావ్యకు టికెట్ ఇప్పించుకుని గెలిపించుకున్నారు.
ఇప్పుడు వారం రోజుల క్రితం బాన్సువాడ ఎమ్మెల్యే, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి హస్తం గూటికి చేరారు. పోచారం జాయిన్ అయిన రెండు రోజుల గ్యాప్లో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్లో చేరారు. కాలే యాదయ్య 2014 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ నుంచి చేవెళ్ల అసెంబ్లీ ప్రాంతం నుంచి ఎమ్మెల్యేగా గెలిచి బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. 2018, 2023 వరుసగా మూడుసార్లు హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా రికార్డు ఎక్కారు. 2023, అసెంబ్లీ ఎన్నికలలో 268 ఓట్లతో గెలుపొంది,ఇప్పుడు చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు .

**దిక్కు తోచని స్థితిలో టిఆర్ఎస్ క్యాడర్**

బిఆర్ఎస్ నాయకులు పార్టీ కార్యకర్తలు, పార్టీ కోసం కష్టపడి పని చేసిన కట్టర్ కార్యకర్తలు దిక్కు తోచని స్థితిలో ఆయోమయంలో పడ్డారు .కొంతమంది బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలకు సమాధానం చెప్పలేక ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసుకుని తలలు పట్టుకుంటున్నారు. మండలాలలో గ్రామాలలో ముందుండి పార్టీని నడిపించిన నాయకులను ఓట్లు వేసిన గెలిపించిన పార్టీ అభిమానులు కార్యకర్తలకు సమాధానం చెప్పలేక పోతున్నారు.

### దళిత విద్యార్థిపై దాడి చేసిన వ్యక్తిని

# వెంటనే అరెస్టు చేయాలి

**అరెస్టుపై పోలీసులు నిర్లక్ష్యం వీడాలి**

**జిల్లా కలెక్టర్ ఎస్పీ ఘటనపై గ్రామాన్ని సందర్శించాలి**

**కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు డిమాండ్**




**చేవెళ్ల జూన్ 28(నినాదం న్యూస్):** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం కేసారం గ్రామంలో దళిత మైనర్ బాలుడు బేగరి యాదగిరిని(12) తాళ్లతో కట్టేసి కాళ్లతో తన్ని కులంపేరుతో దూషించి చిత్రహింసలకు గురిచేసిన పెత్తందారుడు రిటైర్డు ఉపాధ్యాయుడు మధుసూదన్ రెడ్డి అతని కుమారుడిని తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, పోలీసులు అరెస్టుపై జాప్యం విడాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు డిమాండ్ చేశారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం కేసారం గ్రామంలో బాధిత దళిత మైనర్ బాలుడి కుటుంబాన్ని కెవిపిఎస్ పరామర్శించింది. జరిగిన సంఘటన పూర్వపరాలు బాధితులను అడిగి తెలుకుంది. కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బోడ సామేల్ ఎం ప్రకాష్ శరత్ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ లతో కలిసి ఆయన గ్రామాన్ని సందర్శించారు. అనంతరం కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు మాట్లాడుతూ తమ ఇంటిచెట్టుకు కాసిన జామకాయలు తెంపుకున్నాడనే నెపంతో దళిత మైనర్ బాలుడు బేగరీ యాదగిరినీ తాళ్ళతో కట్టేసి కాళ్లతో తన్ని చిత్రహింసలకు గురిచేసి కులం పేరుతో దూషించిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్ రెడ్డి అతని భార్య కొడుకులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఆధునిక యుగంలో కూడా ఈ ఆటవిక చర్యలను ప్రభుత్వం పౌర సమాజం ముక్తకంఠంతో ఖండించాలన్నారు. తమ కుమారుడిని చిత్రహింసలకు గురిజేసిన సదరు మధుసూదన్ రెడ్డిని పంచాయతీకి రావాలని ఆహ్వానించినం దుకుగాను బాధిత దళిత కుటుంబ సభ్యులను మధుసూదన్ రెడ్డి కొడుకు వచ్చి కులంపేరుతో దూషించి నానా బూతులు తిట్టినట్లు బాధితులు చెప్పారు. ఈ ఘటన జరిగి 5రోజులు కావొస్తున్న పోలీసులు నేటికి అరెస్ట్ చేయలేదన్నారు. కెవిపిఎస్ తో పాటు సామాజిక సంఘాలు ఆందోళన పోరాటాలు చేస్తే ఏసీపి 48 గంటల్లో అరెస్టు చేస్తామని చెప్పి ఇప్పటివరకు అరెస్టు చేయలేదన్నారు. పోలీసులు తక్షణమే నిర్లక్ష్యాన్ని విడనాడి పెత్తందారులైన తండ్రి కొడుకులను తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. జామకాయలు తెంపుకోవడం నేరమైతే చట్టప్రకారంగా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయవచ్చు కానీ మద్యయుగాల కాలం నాటి పద్ధతిలో పశువుల్ని కట్టేసినట్టుగా ఆ బాలుడిని కట్టేయటమంటే అగ్రకుల ఆధిపత్యం ఎలా ఉందో విధితమవుతుందన్నారు ఈ ఘటనలో ఆ పెత్తందారులకు కఠిన శిక్షలు పడకపోతే మరిన్ని దారుణాలు జరిగే అవకాశం ఉందన్నారు చేవెళ్ల ప్రాంతంలో గతంలో జన్వాడ దళితులపై పెత్తందారులు దాడి చేసిన విషయాన్ని గుర్తు చేశారు వరుస క్రమంలో రాష్ట్రంలో దాడులు దౌర్జన్యాలు జరుగుతున్నాయని ఈ దాడులను అరికట్టడంలో పోలీసులు ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయగలిగితే దళితులకు ఎంతో కొంత న్యాయం జరిగే అవకాశం ఉందన్నారు పోలీసులు నిర్లక్ష్యాన్ని వీడాలని తక్షణమే ఆ పెత్తందారుల అరెస్టు చేయాలన్నారు కెవిపిఎస్ తరఫున రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారి డిజిపికి ఈ ఘటనపై ఫిర్యాదు చేస్తామన్నారు ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఈ ఘటనను తీవ్రంగా ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బోడ సామేల్ ఎం ప్రకాష్ కరత్ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ సిఐటియు షాబాద్ మండల నాయకులు తాళ్లపల్లి నరసింహ ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బ్యాగరి అరుణ్ కుమార్ డివిజన్ నాయకులు సాయి గణేష్ కెవిపిఎస్ నాయకులు బి సందీప్ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి జంగయ్య బాధిత కుటుంబ సభ్యులు బేగరి రాములు అమృత ప్రేమలత యాదయ్య తదితరులు పాల్గొన్నారు.